శంభో.. శంకరా


లింగమయ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు


రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


మంచాలకట్టలో రామకీర్త లింగేశ్వరిస్వామి ఆలయంలో..


గుండాలలో శివుడికి అభిషేకం నిర్వహిస్తున్న కల్వకుర్తి కోర్టు జడ్జి కుమారస్వామి దంపతులు


అచ్చంపేట భక్తమార్కండేయ శివాలయంలో వెండి కిరీటం

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంతోపాటు అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లోని ఆలయాల్లో శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. శివరాత్రి సందర్భంగా ఆలయాల్లో తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్దసంఖ్యలో హాజరై శివలింగానికి అభిషేకాలు చేశారు. ఈ మేరకు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆయా గ్రామాల్లో శివాలయాల్లో భక్తులు స్వామివారికి ముడుపులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో గణపతిపూజ, బిల్వార్చన, అలంకారం, రుద్రహోమం, తదితర పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు రాత్రివేళ ఆలయాల దగ్గర జాగరణ చేశారు. కొంతమంది భక్తులు కుటుంబ సమేతంగా ఉమామహేశ్వరం, శ్రీశైలం తదితర శివక్షేత్రాలకు తరలివెళ్లారు.

– సాక్షి నెట్‌వర్క్


మంగనూర్‌లో శివపార్వతుల కల్యాణం


పూజలు చేస్తున్న ఆచారి


తాడూరులో ఇరుముడి కార్యక్రమంలో శివస్వాములు


బల్మూర్: కొండనాగుల చెన్నకేశవాలయంలో..


సుబ్రమణేశ్వర దేవాలయంలో..


పర్వతాపూర్ శివాలయంలో శివపార్వతుల కల్యాణంలో భక్తులు


జూపల్లిలో శివాలయంలో అభిషేకం నిర్వహిస్తున్న భక్తులు


ఉప్పునుంతల కేదారేశ్వరాలయంలో శివుడికి పూజలు చేస్తున్న భక్తులు


లింగాల శివాలయం దగ్గర హోమంలో పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి శివలీల


మేడిపూర్‌లో శివుడికి అభిషేకం చేస్తున్న భక్తులు

క్లుప్తంగా

బీజేపీతోనే ప్రజాసంక్షేమం

తాడూరు: రాష్ట్రంలో బీజేపీ పాలనతోనే ప్రజాసంక్షేమం జరుగుతుందని బీజేపీ అసెంబ్లీ నాయకుడు కొండా నాగేశ్ అన్నారు. శనివారం మండలంలోని అంతారంలో ప్రజాగోస–బీజేపీ భరోసా కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. పేదల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం 5 కిలోల ఉచిత బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. పేదలకు డబల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామన్న హామీ నేటికి అమలు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉచిత వ్యాక్సిన్‌తో పాటు పేదలకు గ్యాస్ సిలిండర్, ఆయుష్మాన్ భారత్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకటనారాయణ, ఆంజనేయులు, నరేశ్‌చారి, శ్రీకాంత్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల: రాష్ట్రంలో ప్రజలు కోరుకుంటున్న సుస్థిర పాలన బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు నరేందర్‌రావు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కన్వీనర్ కొండల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని పెద్దాపూర్‌లో నిర్వహించిన ప్రజా గోస–బీజేపీ భరోసా కార్నర్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం పార్టీ లోగోను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అచ్చంపేట అసెంబ్లీ నియోజకర్గ నాయకుడు శ్రీకాంత్ బీమా, నాయకులు జగపతిరావు, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

బిజినేపల్లి: మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీఓ కృష్ణయ్య తెలిపారు. ఈ సమావేశానికి ఆయా శాఖలకు చెందిన మండలస్థాయి, అధికారులు సర్పంచులు, ఎంపీటీసీలు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొనాలని సూచించారు.

ఈనెల 24న హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన

కొల్లాపూర్: పట్టణంలోని శ్రీ ధర్మశాస్త అయ్యప్ప మందిరం ప్రాంగణంలో ఈనెల 24వ తేదీన భారీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నారు. పట్టణానికి చెందిన ఆకుతోట చంద్రకళ, శేషయ్య దంపతులు ఈ విగ్రహాన్ని తయారుచేయించారు. ఈ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు 22వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని, 23న విగ్రహాన్ని పట్టణంలో ఊరేగింపు, 24న ఉదయం 8 గంటలకు ప్రతిష్ఠాపన ఉన్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

పరామర్శ

తాడూరు: మండలంలోని తుమ్మలసూగూరుకు చెందిన నాగరాజు ఇటీవల బైక్ నుంచి కిందపడి ఆస్పత్రి చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు శనివారం బీజేపీ నాయకులు కొత్త నాగేశ్, బీజేపీ మండల అధ్యక్షులు లోహిత్‌రెడ్డి, బాలస్వామి, చిన్నరాయుడు పరామర్శించారు.

పిరమిడ్‌లో పూజలు



అచ్చంపేట రూరల్: మహాశివరాత్రి సందర్భంగా శనివారం మండలంలోని బ్రాహ్మణపల్లి ఓంకారేశ్వర అష్టదశ పిరమిడ్ ధ్యానశక్తి కేంద్రంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక బోధ, సంగీత ధ్యానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సంగీత కళాకారుడు పిప్పళ్ల ప్రసాదరావు, సినీ ఫైటర్లు రామ్‌లక్ష్మణ్, రామారావు, వై.డి గుప్తా, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరమణ, శ్రీధర్‌రావు, సుధాకర్‌రావు, రామకోటి, శ్రీధర్, ధ్యానులు పాల్గొన్నారు.

మెగా క్రికెట్ టోర్నీని విజయవంతం చేయాలి

కల్వకుర్తి: క్రీడాకారుల్లో నైపుణ్యత, ఆసక్తిని పెంచడంతో పాటు క్రీడలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో మెగా క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని కొత్త జేపీ నగర్ సమీపంలో శ్రీశైలం–హైదరాబాద్ బైపాస్ రోడ్డులో వచ్చే నెల 20న పీపీఎల్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. క్రికెట్ పట్ల ఆసక్తి ఉన్న జట్లు రూ.1,999 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని వారు కోరారు. మొదటి బహుమతి రూ.లక్ష ఉంటుందన్నారు. పోటీలో పాల్గొనే ప్రతి జట్టుకు ఉచిత టీ షర్టు అందిస్తామన్నారు. వివరాలకు 7077779640ను సంప్రదించాలని తెలిపారు.

వైభవంగా పల్లకీసేవ



లింగాల: మండల పరిధిలోని కొత్తకుంటపల్లి సమీపంలోని నెల్లికొండపై ఉన్న సర్మదేశ్వర ఆలయంలో శనివారం శివ స్వాముల ఇరుముడి భక్తి శ్రద్ధలతో జరిపారు. గురుస్వామి పర్వతాలు ఆధ్వర్యంలో ఆలయం ఆవరణలో మహాపడి పూజ, ఇరుముడిని నిర్వహించారు. అంతకు ముందు గ్రామం నుంచి స్వాములు ఆలయం వరకు పల్లకీ సేవను నిర్వహించారు. ఇరుముడిని ఎత్తుకున్న స్వాములు శ్రీశైలం పుణ్యక్షేత్రానికి తరలి వెళ్లారు. మండల పరిధిలోని అంబట్‌పల్లిలో శివస్వాముల ఇరుముడిని నిర్వహించారు.

బహుజన రాజ్యం దిశగా అడుగులు వేద్దాం


పెద్దాపూర్‌లో సమావేశమైన నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్: నాగర్‌కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 93 శాతంగా ఉన్న బహుజనులు ఎమ్మెల్యే అవ్వడమే లక్ష్యంగా పోరాడుదామని, ప్రజలను ఆ దిశగా చైతన్యవంతం చేద్దామని జిల్లా బీఎస్పీ పార్టీ ఇన్‌చార్జ్ అంతటి నాగన్న పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని పెద్దాపూర్‌లో బహుజన ధూం ధాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు చైతన్య వంతులు కావాలని పిలుపునిచ్చారు. అగ్రవర్ణాలకే ఈ స్థానాన్ని వదులుకోవడం ఏమిటని, ప్రతి ఒక్కరు బహుజన ఎమ్మెల్యే స్థానానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కుమార్, జిల్లా కార్యదర్శి బోనాసి రాంచందర్, అసెంబ్లీ అధ్యక్షులు పృథ్వీరాజ్, మహేశ్ యాదవ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

బాధితులకు అండగా ఉంటాం..

నాగర్‌కర్నూల్‌రూరల్: రాష్ట్రంలో బహుజనులకు రక్షణ లేదా అని బీఎస్పీ నియోజకవర్గ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని గన్యాగులలో గత మూడు నెలల క్రితం హత్యకు గురైన లింగస్వామి నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మూడు నెలల క్రితం వనపట్ల శివారులో గుర్తు తెలియని వ్యక్తులు లింగస్వామిని దారుణంగా హత్య చేశారని అయినా నిందితులను పట్టుకోవడంలో పోలీసులు వైఫల్యం చెందారని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ అంతటి నాగన్న, జిల్లా కార్యదర్శి బోనాసి రాంచందర్‌లు ఆరోపించారు. ఈ సంఘటనపై జిల్లా ఎస్పీ స్పందించి విచారణ వేగవంతం చేసి హంతకులు పట్టుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీఎస్పీ అండగా ఉంటుందని వారు ఈ సందర్భంగా తెలిపారు.


సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న బీఎస్పీ నాయకులు

ఆర్థికసాయం అందజేత


ఆర్థిక సాయం అందజేస్తున్న యూనియన్ నాయకులు

వెల్దండ: మండల పరిధిలోని పోతేపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన నలుగురు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో శనివారం రాష్ట్ర హోటల్స్ యూనియన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.8వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుభ కార్యాయల్లో వంటలు చేసుకొని జీవనం సాగించే వారని, కుటుంబ పెద్దను కోల్పోవడంతో వారి కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. యూనియన్ తరుపున వారికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటమ్మ, యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తోట మహేష్‌యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు మహంకాళి అనిల్, ప్రధాన కార్యదర్శి మల్లేష్‌యాదవ్, ఉపాధ్యక్షుడు సాయి ప్రతాప్‌రెడ్డి, జిల్లా నాయకులు సాలయ్య, యాదయ్య, వెంకటయ్య, శివ, నరేష్, మల్లేష్, కృష్ణ, నారాయణ, ముంత శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

ఝాన్సీరాణి స్మారక కబడ్డీ పోటీలు ప్రారంభం

బల్మూర్: మండలంలోని సీతారాంపూర్‌లో బీజేపీ జాతీయ నాయకురాలు వనం ఝాన్సీరాణి వర్ధంతిని పురస్కరించుకొని శనివారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు శ్రీకాంత్ బీమా తాలూక స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రంలో యువత, జేపీసీతో కలిసి ఎంతో పోరాడారని అన్నారు. ఈ మేరకు క్రీడా పోటీల నిర్వహణతో నివాళులర్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పెద్దయ్య, సర్పంచ్ రమేష్‌యాదవ్, నాయకులు రమేష్‌రావు, తిరుపతయ్య, భాస్కర్, అరవింద్, ప్రభాకర్, పరశురాం, కిట్టుగౌడ్ పాల్గొన్నారు.


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న శ్రీకాంత్ బీమా, నాయకులు

సమస్యల పరిష్కారంపై చొరవ చూపాలి


వార్డులలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న ఎంపీపీ లింగమ్మ

లింగాల: స్థానిక మేజర్ గ్రామ పంచాయతీలోని ఆయా వార్డులలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని ఎంపీపీ లింగమ్మ, సామాజిక కార్యకర్త రాంజీనాయక్ కోరారు. శనివారం ఎంపీపీ ఆధ్వర్యంలో పలువురు పంచాయతీలోని 2, 3, 4 వార్డులలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. 2, 3 వార్డులలో మురుగు కాల్వలు, సీసీ రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆస్పత్రి దగ్గర ఉన్న ఖాళీ స్థలాన్ని డంపింగ్ యార్డుగా మార్చడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్‌నాయక్, నిరంజన్, పెంటయ్య, వెంకటేష్, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాలికల వసతిగృహానికి సొంత భవనం నిర్మించాలి



కొల్లాపూర్: పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహానికి సొంత భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం ఆయన హాస్టల్‌ను సందర్శించారు. అద్దెగృహంలో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని, సరైన ఆహారం అందడం లేదన్నారు. విద్యార్థినుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు కోటేష్, శివ, ప్రవీణ్, రవి, శ్రీకాంత్ తదితరులున్నారు.

భక్తిభావంతో మెలగాలి



కల్వకుర్తిరూరల్: సమాజంలో ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాలని జెడ్పీటీసీ సభ్యుడు భరత్ ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం, మండలంలోని గుండూరులలో జరిగిన పూజా కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. అనంతరం వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మనోహర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

రేపు ఆలయ కమిటీ ఎన్నిక

అచ్చంపేట రూరల్: పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాభివృద్ధిలో భాగంగా ఈనెల 20న సోమవారం ఆలయ నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వబ్రాహ్మణ బంధువులందరూ హాజరు కావాలని కోరారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవం


కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

వెల్దండ: మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో శనివారం స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రధాన వీదుల్లో ఊరేగింపు నిర్వహించారు. భజనమండలి ఆధ్వర్యంలో ఆటాపాటల కార్యక్రమం చేపట్టారు. ఉదయం 11గంటల సమయంలో వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబలకు కల్యాణోత్సవాన్ని వైభవంగా ర్వహించారు. స్వామికి కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జాతీయ బీసీ మాజీ కమిషన్ సభ్యులు ఆచారిలు వేరువేరుగా దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ భూపతిరెడ్డి, ఆర్యవైశ్యమహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, రెడ్డిసేవా సమితి అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఆంజనేయులు, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, ఎంపీపీ నిర్మల, నిర్వాహకులు పద్మ, రాజయ్య, కృష్ణయ్య, సావిత్రమ్మ, నిర్మలమ్మ, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ

వెల్దండ: మండల పరిధిలోని రాఘయపల్లిలో శనివారం సర్పంచ్ అచ్చాలు, ఎంపీటీసీ మోతిలాల్ నాయకులు సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సీసీరోడ్లు లేక ప్రజలు వర్షాకాలంలో ఇబ్బందులు పడడంతో నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీ నిధుల నుంచి రూ.20లక్షలు నిధులు మంజూరు చేసినట్లు వారు తెలిపారు. మంజూరైన నిధులతో ఉమ్మడి చౌదర్‌పల్లిలో సీసీరోడ్లు నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. రోడ్డు పనులను నాణ్యతగా చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో పల్గుతండా సర్పంచ్ బక్యానాయక్, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, రాములు, కొండల్‌యాదవ్, వార్డు సభ్యులు షాన్‌పాషా, కృష్ణ, రాజు, పాండు, వెంకట్‌నాయక్ ఉన్నారు.


సీసీరోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న సర్పంచ్, ఎంపీటీసీలు

ఫాస్టర్‌పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి


దర్నా చేస్తున్న తెలంగాణ ఎమ్మార్పీఎస్ నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్: స్థానిక పట్టణంలోని ఐఎంబీ చర్చి ఫాస్టర్ జోసెఫ్‌పై దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవడంతోపాటు చర్చి భూములను కాపాడాలని శనివారం దళిత ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంబీ చర్చి వద్ద దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళిత ప్రజాసంఘాల జిల్లా అధ్యక్షుడు కొమ్ము మోహన్, నాయకులు వెంకటయ్య, రాములు, హెచ్ స్వామిలు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో ఉన్న ఐఎంబీ చర్చి భూమిపై కొంతమంది కన్నేసి ప్రార్థనలు చేసుకోకుండా అలజడులు సృష్టించి పాస్టర్‌పై దాడి చేసి భయాందోళనలకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు సరైనవి కాదని, ఏదైనా సమస్యలుంటే కోర్టు ద్వార తీర్పు వెలువడిన వెంటనే నిరూపణ చేయాలని డిమాండ్ చేశారు. ఫాస్టర్లకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో నాయకులు తెలంగాణ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య, మాలమహానాడు యువసేన నాయకులు నవీన్, రాములు, కృష్ణయ్య, చంద్రయ్య, చిన్నయ్య, రామయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్లయ్య సేవలు మరువలేనివి

కల్వకుర్తిరూరల్: మండలంలోని మార్చాల దివంగత సర్పంచ్ మల్లయ్య సేవలు మరువలేనివని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం మార్చాలలో మల్లయ్య విగ్రహాన్ని కసిరెడ్డి నారాయణరెడ్డి ఆవిష్కరించి నివాళులర్పించారు. సర్పంచ్‌గా ఆయన చేసిన సేవలు ఎంతో అమూల్యమైనవని కొనియాడారు. ఆయనతో పాటు జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు ఆచారి, తలకొండపల్లి జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్, మల్లయ్య కుటుంబ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నివాళులు..

కల్వకుర్తిరూరల్: మండలంలోని మార్చాల సర్పంచ్‌గా పనిచేసి గుండెపోటుతో మరణించిన సర్పంచ్ మల్లయ్య సేవలు మరువలేనివని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు.


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి